A FOOL
&
HIS FAMILY.

దుర్మార్గచరిత్రము

ఎఱ్ఱాభట్లసుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే రచింపఁబడి

ఏలూరు.

మంజువాణీముద్రాక్షరశాలయందు

ముద్రించిప్రకటించడమైనది.

1906 సం॥

Price 4 As.

శ్రీరస్తు.

సత్యార్థప్రకాశము

[illegible]

[illegible]

[illegible]

[illegible] ముద్రాక్షరశాలయందు

ముద్రించి ప్రకటింపఁబడెను.

1913 సం||

శ్రీ

సప్తకోటీశ్వర స్వామినే నమః.

దుర్మార్గ చరిత్రము.

శ్రీమానితధవళాంగా।
వామోన్నతవృషతురంగవనధనిషంగా।
ధీమన్మనోబ్జభృంగా।
కామాంగవిభంగమల్లికార్జునలింగా॥ 1

వ॥ అవధరింపుము సకలదుర్గుణ ధుర్యుండగు సాతాని చెవిటిబస
వయ్యాచార్యవర్యునకు హీనవిశ్వస్తాభుజంగుండగు జంగమ
ముఁగ పెరుమాళ్ళలింగమిట్లనియె॥ 2

సీ॥ భుగభుగధ్వనియుతభూరివైశ్వానర,
జ్వాలాంతగతకుణపవ్రజంబు।
బహుతరజీర్ణశూర్పచ్ఛన్నదగ్ధాస్థి,
సహితదుర్గంధభస్మవ్రజంబు।

వర్ధదగ్ధఖిదళితానేకవంశభి,
త్తచయసంవ్యాప్తసూత్రవ్రజంబు।
బల్యన్నభక్షణాప్రచురలాలసకాకి,
తబహుళారిష్టగృధ్రవరిజంబు॥

గీ॥ విపులఫేరవరవభయవిశ్రుతంబు।
లాన్యభూతప్రభూతభీలాలితంబు।
విమలగంగాతరంగమహితాని।
లాభిహితపితృవనభూతలాంతమందు॥ 3

వ॥ సత్యవచన సముద్భూత సమజ్ఞాసాంద్రుండగు హరిశ్చంద్రుండున్న సమయంబున నజ్ఞానవిలోకియగు నవివేకియను ధరామరుండరుదెంచి సపర్యలనానందిత హృదయారవిందుండయ్యె నయ్యెడ నద్ధరణీపురందరుండు తనడెందంబునంగల కొందలంబునంగుంది కందినయనారవిందంబుల నశ్రుబిందుసందోహంబులుచింద మందమందస్వరంబున నవ్వసుంధరాబృందారకునితోడ నిట్లనియె॥ 4

క॥ దారుణవిభవముబంధుల।
దారసుపుత్రులనెడఁబాసితప్పని ముప్పల్।
ఘోరశ్మశానముననే।
హారముగనుసన్నుఁబోలు వాఁడుంగలఁడే॥ 5

క॥ విభవాన్వితమద్వంశ।
ప్రభువులలోలెక్కకొక్కప్రభువైననుశ్లో।

కభరయుతుండు "సభూతో।
నభవిష్యతిమత్సమోస్తు" నాజనువిహా॥ 6

వ॥ అనినవవివేకి యిట్టులనియె॥ 7

చ॥ ఒకతఱిచండుఁడై నరవియొక్క తఱిన్ ఖరకాంతిఁ బోయఁడే
యొకతఱి వెల్గుచున్న శశియొక్క తఱిన్ గృశతన్వసింపఁడే।
ప్రకటితశౌర్యసంపదలు పాయుచువచ్చుచునుండుఁగానని।
వికవెతనొందకయ్య గననెంతటివారలుఁగష్టమొందరే। 8

గీ॥ కాంతలను బాసి పదవులఁ గరముఁ ద్రోసి।
విపినములడాసి పొందుచు నెపుడుగాసి।
హరిహరబ్రహ్ములుంగూడ నహరహంబు।
మనుటపూర్వకాలమునందు వినమెకనమె॥ 9

క॥ అనవిని యినకులచంద్రుఁడు।
మనమునఁగడువింతనొంది మన్ననబల్కెన్।
వినుపింపుమయ్య యీకథ।
గనవారలకష్టములకుఁ గారణమెదో॥ 10

క॥ నావిని భూసురవర్యుఁడు।
భావంబుననుబ్బి యిట్లు పలుకఁదొడంగెన్।
శ్రీవిన్ దుర్మార్గాఖ్యుని।
భూవిభుని ప్రభుత్వమందుఁ బుట్టెం జెట్టల్॥ 11

వ॥ అనినసమ్మహీధవుండిట్లనియె, దుర్మార్గుండను తేడెవండు, వానిరా
జ్యంబెట్టిది, పత్తనంబేది యతనిరాజ్యంబు పలనమువ్వూరవేల్పు

ల కెటులవెతలుపుట్టె, నవిస్తరంబుగ జెప్పవేయనిననమ్మహీను
రుండిట్లనిచెప్పఁదొడంగె॥ 12

శా॥ శ్రీమద్వాయసఘూకఘూర్ణితపిశాచీప్రపూర్ణగేహంబులు।
ద్దామద్విత్రిచతుష్షడష్టదశశాఖిద్రప్రక్రియాత్యంతనః।
ఖామంగళ్యవికీర్ణధిష్ణ్యమును నానామేయవన్యామయా।
స్థేమస్వాంతమరంతతాపసృగణాశ్లేష్టంబసౌఖ్యాఖ్యచేఁ॥

ఆ॥ ఒక్కకోటికరయొలయు నుగిమెఱుంగుడుబుర్వ
ములడ్డిచీకువాలు మొనయవెలుఁగు
నూజఁజీలికన్ను తేజునసబుబరం
బగుచువీటి పజలుమిగులఁబొగడ॥ 14

క॥ మెఱుఁగుడులుజీలులూఖులుః।
పరిసృపములురగవరులుఁజలువగుతాల్వా
గురికలుఁగడుము స్తలమే
పరులున్గలవా పురమున బహుసంఖ్యలుగ॥ 15

గీ॥ మొండిగోడలు చవుడులుసందుదొల్లు
పాడుబొందలు మిట్టలుపల్లములును
గలతెరవులును బందులుకలఁచునట్టి
గుంటతేవంకనుండును గోట్లకోలఁది॥ 16

గీ॥ ఇట్టిపురమునఁ గుజనులయినట్టిపెద్ద
వారువాసంబుగానుండివాంఛతోడ
మిన్నుమన్నునుదెలియక మెలఁగుచుంద్రు
పేడకుప్పలోపురువులవిధముగాఁగ॥ 17

గీ॥ ఏడుకట్లసవారుల కెచ్చులయిన
నోటిబాజాలకెంతేని లోటుసున్న
చావుగ్గూడులు కుడిచిఁజన్నిగట్ల
మూకకాకులతోఁ గూడవీకబలిసె॥ 18

చ॥ ఇనగతిదాటుచుంజొకతెధాన్యకణిగోడ్డువిధానఁజచ్చెఁగా
తనసుతుభ్రష్టుఁడంచొకతెధర్మపురంబున విందుపెట్టుకై
తనపితయేగెనంచొకతెతల్పఁగనిత్యతిథిబోట్లుపయుకిఁదా
మనయముబ్రాహ్మణపడ్డపలె నార్చెదరాపురిగీముగీమునన్॥ 19

చ॥ చెలువుదలిర్పశోణ మగుచేలము పాదము నంటిప్రేలఁగం।
తలగణమింత పెంపొదవిధంబునఁగ్రాలనజస్రమున్శుధా।
రలునయనంబులన్వెడలిప్రాలనసించుఁగవీంద్రుతోడనా।
కలుములఁగొంతి యక్కకల కాలమునాపురిగీముగీమునన్॥

సీ॥ అచటిబాపలకొక్క యక్కరము పలికి,
పొట్టనేమూలను బొడిచిగనిన।
నచటిరాచకొలంబు లస్త్రయురుకుచుండు,
చీమచిటుకుమన్న జెందిభీతి।
నచటిమూడవకులం బల్ల చేతిలోనవై,
కుంఠంబుఁజూపించి కొండ్రుసొమ్ము।
నచటిబలిజెలుధరామకులధనంబుఁ,
బొడిబెల్లమువలెఁ బొక్కుచుండ్రు।
గీ॥ అచటివారకాంతలుకోతులందమంత।
మించినాట్యంబు సేయుచు మెలఁగుచుండ్రు।

అచటఁబుట్టినబంగారమరయమన్న।
నచటఁబుట్టినయుక్కైనసరయుఁజెదల॥ 21

గీ॥ పారవైచినవిస్తరివజ్జచేరి।
కుక్కలొండొండు పోట్లాడుకొనెడుమాడ్కి।
నాపురవుఁబాపలెల్లరుకోపమునను।
బ్రతివిషయమునఁ బోట్లాడిపరగుచుంద్రు॥ 22

గీ॥ కోర్కెనొక్కఁడొక్కఁడు కొట్టుకొనుచునప్డు।
యాలిబూతులలెస్సఁగాఁబ్రేలికొనుచు।
ముష్టియుద్ధంబు నొనరింత్రు భూదివిజులు।
బడుగులైనను వారలుఁ పిడుగులౌర॥ 23

॥ఆ దళముశివునిమీఁదతలఁపునానలమీఁద।
నుంచికొంగజపము నొనరసలిపి।
వెలియటంఘ్రియతుల వలెనబీదలసప్తు।
కట్లవిధపలచటఁత్స్వావిబుధులు॥ 24.

క॥ బుడిచెంబులు చేతంగొని।
మడిసంచులమూఁపునిడిమానికలనుబోల్।
పాడికాయల గ్రొండినిడి।
బుడబుడసంభాషణలకుఁబోవురుపారుల్॥ 25

తే॥ కాళ్ళనెత్తెత్తి వేయుచు గంతులిడుచు।
నింగిచుక్కలనెన్నంగ నేర్పులమ।
టంచుదొంగపాత్ర్యములాడి సంచరింత్రు।
ధరణిగోముఖవ్యాఘ్రిలద్వైతులచట॥ 26

ఆ॥ మోము పట్టఁబట్టనామాలు కడుఁబెట్టి।
జుట్టు సాగదీసి చిట్టుముడిని।
జుట్టియంచు బట్ట కట్టుదుర్ వైష్ణవుల్।
పొట్టనక్కరంబు పుట్టుకుండ॥ 27

ఉ॥ పేరురమందు వ్రేల తెగవేసెడులింగము గట్టి పెద్దక్షౌ।
ర్జారవునందియుఁగరము జుట్టనవ్రేలికిఁ బెట్టి వెఱ్ఱియా।
చారము బట్టి స్తోత్రులను సావడు వేళల నెట్టిపొట్టనిం।
డారఁగనుల్లిగడ్డలను హాయిగతిందురు శయివులప్పరిన్॥ 28

తే॥ మొగమునందునమేలెల్ల ముద్రిలుంచి।
యిలనుగాయత్రిఁజెప్పంగ నెచటొవిన్న।
దానివలెనున్నదనియందురి ద్వైతులచట।
వసుధబేకులసాకులవారు వారు॥ 29

తే॥ అస్పృతమాడుటే లౌక్యమటంచు నెంచి।
పొట్ట నేవంకనుబొడిచి పొడిచిగనిన।
నక్కరము లేక నేయుందు రచటిలౌక్య।
లక్షరాల విధవ లయ్యలక్షలేల॥ 30

సీ॥ అందుందుదిరుగాడునడవిపిల్లులజూచి,
గొందెలఁబడు శ్వానబృందములను।
నచ్చటఁగలయూరఁ బిచ్చుకలఁగనియిల్,
చొచ్చెడు శ్యేనసముచ్చయముల।
నప్పోటఁగలపేడ బుర్వులఁగనిగూళ్లు,
జిప్పనఁబడు కాలిచిప్పగముల।

నక్కడకలలోన బక్కవారలఁగాంచి,
త్రొక్కుడుల్ పడునట్టిమొక్కలులను।

గీ॥ నిహపరంబులుగా నెంచియెవ్వరేమి।
సుద్దుచెప్పిననువినక మొద్దులుగతి।
శిలలచందానఁదిండితిప్పలను లేక।
కాలమునుబుత్తురచటిన్నృపాలవరులు॥ 31

తే॥ కోరమీసముల్ దువ్వుచుకుక్కజాతి।
నూరఁబందులపై కెగఁబారనిస్స।
టంచుఁబురికొల్పుదురచటియువనిపతులు।
మూలనున్న ముసలిదానిమోదినట్లు॥ 32

చ॥ మిరియములున్న వేయనినమొంతులుగావలెనేయటంచు గొం
దపుఁగడుమంచియైనతరుద్రవ్యములందునఁజెత్తనించిఫ।
స్టురకమటంచుఁగొందరువిశుద్ధపువస్తువుదెమ్మటన్నమం।
దిరమునకేగియుద్దెకొనితెత్తుఽకొందరువైశ్యులప్పరిన్॥ 33

చ॥ హాలమనుపేరెఽంగరు బుధావళిపల్కిన భూషణంబులన్।
గలనయినందలంపరరకానికినెన్నియొమాలకూడులన్।
జెలఁగిభుజించువారలకుజేతులనొగ్గుచుఁజెడ్డసేతులన్।
సలుపఁగడంగుచుండ్రచటినాఽవజాతివిజాతిజాతమై॥ 34

గీ॥ రామరామాయటంచు విరామమేమి।
లేకదశావిధావస్థల లీలబడలి।
యరయసూర్యశ్చ కగ్నిశ్చయనుచుఁదప్పఁ।
జెప్పుదురుమతిలేమిసచ్ఛిష్యులచట॥ 35

ఆ॥ ఒకనిచూడకుండసుకనినాహ్వానించి।
రొకనిసరసకేగుచుండియొకని।
తోడనుగుసగుసలనాడి వేరొక్కని।
కలిసికొంద్రుధనముగణికలచట॥ 36

గీ॥ గురులఘువులెఱుంగనిగొప్పకవులు।
ఆఱుమూడుకల్పలేనియట్టిలౌక్యు।
శ్రేష్టురామశబ్దమురానిపుట్టుశాస్త్రి।
లుందురటనేతిబీర్కకాయోపమలుగను॥ 37

వె॥ తానిషాలనాడు దాచినయాజ్యంబు।
హాస్తులుతినుబియ్యమన్నముప్పు।
కారమదిలేనికూరకేనతుత్ర।
మంత్రులవంటలమ్మలక్కలచట॥ 38

సీ॥ రంకులాడేనియు సుంకంబుచెల్లింపఁ,
గొనిపిడిగంటలఁ గొట్టువారు।
వేదాంతులమటంచు విధవలకుమునుంగు,
వేసియుర్గోజముల్ వెతకువారు।
ఇలనుస్వహస్తపా కులమంచుపిండివం,
టలపట్టనియమంబుతోలఁగువారు।
చదువురాకున్ననుశాస్త్రిభిదానముల్,
మాత్రంబువిడువకమనెడువారు।

గీ. బ్రమోలనున్నపొగడికరయుమోముఁద్రిప్పఁ
గాంచియేమొకల్పించినిందించువారు।

నోటితోడమాట్లాడుచు నొసలతోడ।
వెక్కిరించువారెన్న నవ్వేటిజనులు। 39

సీ. దారమీఁదను దప్పిదము మోపి విడనాడి,
వలపుసానుల యిండ్ల మెలఁగువారు।
కాశికేఁగెదమంచు గాసులనార్జించి,
క్రోపడంతులకిచ్చి మ్రొక్కువారు।
సొగసుగానలరారు సుదతిపోవుచునుండ,
ఱెప్పవేయక చూఁచు గొప్పవారు।
ఆలిచెప్పినకొండెమాలించి కోపాన,
మాతృదేవిని గొట్టిమనెడువారు।
పూర్వులార్జించిపెట్టినభూములన్ని।
వ్యాజ్యములకు సమర్పించి వరలువారు।
కలఁకకోటానకోటులు కలిపురుషుని।
యంశలనుగొనివచ్చిరో యనఁగనచట॥ 40

సీ. కల్లుద్రావిననాడు కంపుగొట్టువటంచు,
నుల్లిపాయలఁ దినుచుండువారు।
పరధనంబెత్తుట పాడిగాదని పెంకు,
టిండ్లకు నిప్పంటించువారు।
అన్యులమది నొవ్వనాడిన కీడని,
తొడదెకుత్తుకలను ద్రుంచువారు।
జారత్వమెన్నఁడు సల్పరాదని పావి,
తప్పి కాంతల బల్మిఁ దవులువారు।

గీ. లేనిపోనిప్రలాపముల్ మానవలయు।
సంచుఁగడుకూటసాక్ష్యంబులాడువారు।
నిందలని నొక్కి చెప్పంగనందునుండు।
పండితంమన్యులకెగాకపరులకగున॥ 41

ఉ॥ కర్కశులుల్బధపర్ణగణాఘోరులుదుర్గమకాననాద్రిసం।
చారులుకల్మషాన్వితవిచారులుసత్కులపాళికాళిసం।
హారులుహేయదుష్పథవిహారులుబాలిశమత్తకాముకా।
ధారులురోహిణీశ్వరవిదారులుచోరులుపౌరులారయన్॥ 42

ఉ॥ అందరుధూర్తవర్తనులెయందరుదుఃఖనిమగ్నచిత్తులే।
యందరుసౌఖ్యనాశనులెయందఱుస్త్రీదవిణాభిలాషులే।
యందఱుప్రాణిహింసకులెయందఱుదుష్టగణోపకారులే।
యందఱుజారచోరులెయందఱుపౌరులుకాలచేరులే॥ 43

ఉ॥ మేముధనాగ్రగణ్యులము మేముసదన్వయజాతసంచితో।
ద్భవయశఃప్రపూర్ణులము మేముగజద్విడహీనశౌర్యుల।
శ్రీమహితోత్తమాంశులము మేముసమస్తకళావిచక్షణో।
ద్దాములమంచుగల్పలెకదాదురహంక్రియనొందిసిక్షుటల్॥ 44

చ. గురువులపాదరక్షలనుగూలఁగఁగొట్టనివాఁడునాపురిం।
బరులకుఁగీడుచేసెడుస్వభావముమానినవాఁడునెప్పుడో।
దరభరణంబుదక్కపెరదారినిఁబోవనివాఁడుకోటికిన్।
క్కరుఁడునుగానరాఁడుకలకాలమదేపనిగాఁగఁగాంచినన్॥ 45

ఉ. క్రూరులుజారులుందలఁపఘోరులుచోరులువారలైపనె।
వ్వారికినొక్కయక్కరపువాసనలేదొకవేళనుండినన్।

భారముఁద్రోయుగాడిదలభంగిఁజరింపుచు శాస్త్రమర్మముల్।
తీరునఁబారుషంబడరఁదెంపునయుద్ధమొనర్తురొండొరుల్॥ 46

సీ॥ వ్యాజ్యెమాడినవాఁడు వనటగుందఁగవచ్చు,
మునిమాఁపిలఁజెక్కెరదినెడువారు।
కుఱ్ఱవచ్చినవాఁడుగోలపెట్టుచునుండ,
చివ్వునవకవకనవ్వువారు!
గీముగాలినవాఁడుక్షోభమొందుచునుండ,
పొంచిసొత్తులసంగ్రహించువారు।
పనియున్నతేళ్ళబాబనివేడియయ్యావెన్క,
విధవాయటంచునుఁబిలుచువారు।

గీ॥ అండివచ్చినసిగయునుసంచకున్న।
గొంకులేకకాళ్ళుబట్టుకొనెడువారు।
కరముపలుగాకిముండలసరసచేరి।
స్వాతిశయమ్మునేచెప్పువారచటిజనులు॥ 47

సీ॥ కొడుకుపెండ్లిని జేసికొనుముఁబూజింపము,
పేరమ్మకును వెలివేసినాఁడ।
వేటకేఁగుచునుండవిధిఁగోనదున్నైన,
తంబులశాయినిఁదన్నినాఁడ।
నాకోర్కెదీర్పనికాకచేబోగము,
కమలాక్షిగేహంబుఁగాల్చినాఁడ।
నేమాయియనిపిల్వకోమటిలక్ష్మాయి,
నీడ్చిచెంపలనువాయించినాఁడ॥

గీ॥ మొన్నతీండ్రాలకుంజనిమునలిపోవ।
దమ్ముహారలఁబెక్కండ్రఁదాకినాఁడ।
ననఁచుఁబ్రతిబాడబుఁడుభూపుడర్యకులుఁడు।
పాదజుఁడుపుల్కసుఁడుపగ్గెపల్కుచుండ్రు॥ 48

సీ॥ ఫీజుతేదనుమాటవెత్తియొక్కటిగాని,
ప్లీడర్లువారికిజోడుగారు।
జీతంబులేదన్నుజిన్నిమాటయెగాని,
జడ్జీలువారికిసములుగారు।
అధికారమొక్కటియబ్బదుగానినే,
జస్టీసిట్లువారికిసాటిగారు।
రాజ్యమేచందానపూజ్యమొక్కటిగాని,
భూపతుల్ వారికిఁబురుడుగారు।

గీ॥ కాళయుక్తిగవాదముల్ నడఁగునపుడు।
పరులకెంతేనితీర్పులువలుకునపుడు।
సుందరులమీఁదతమశక్తిఁజూపునపుడు।
సొంతతిన్నపైకివిఁగూర్చుండునపుడు॥ 49

సీ. పతియింటిలోపలపాదఁబుప్పెట్టంగ
గాంచితిట్లకుపక్రమించువారు।
కలనకుహేతువైగవ్వలైననుగాని,
పొల్లువల్కులఁబ్రొద్దుపుచ్చువారు।
పేనులదిగనాడిపిల్లిపైయెలుకపై,
బెట్టియుచ్యులఁజావతిట్టువారు।

నగలు లేవనునట్టిమగని పైకిసుకచే,
కూర్చి బిడ్డలఁబట్టిగొట్టువారు।

గీ॥ ఒకరిమాటలనొకరితో నొనరచెప్పి।
వీరి వారికిజగడాలు పెట్టువారు।
వరులమర్యాదతలఁపక బావియొద్ద।
తమప్రతాపమాడెడువారుతరుణులచట॥ 50

గీ॥ వరుసచెంబుతప్పెలలనుబగులవేసి।
బిచ్చగాండ్రనుపదితిట్టిబిడ్డలఁగడు।
గొట్టినటిచటిస్త్రీలకుఁగోపమార।
దావగింజంతయేనియునధిపవించె॥ 51

చ॥ వరలెడువాఁడుగ్రామమునవన్నెకునెక్కఁగలాఁడుతల్పగన్।
బరవమువాఁడుచావఁగనువ్యాళెమ్ము కైవడివానికాంతయు।
ద్ధరమనుబెక్కువర్షములుతావతిజీవముఁగొంచునిట్టులం।
గరమువిభూతినొందెననఁగప్పులుకంచెలఁబొఱ్ఱవెచుచున్॥

క॥ అపత్తనంబుసందగు।
పాపంబులవారియఁజిత్రుబనులుగఁజితుం।
బాపంబువిచారింపఁగ।
శ్రీపతిపంచెయుముసమ్య స్వెషలధికారిన్॥ 53

వ॥ అప్పురంబున స్వర్ణలవణచ్ఛత్ర వస్త్రశస్త్రిక రుద్రాక్షపాద రక్షాద్యఖిల వస్తుస్తోమ స్తేయ క్రియా చాతుర్యాసాది తాం హేవాసమాజ్ఞానోనామేయా నంతాశాంతాకాంతా త్యం తవర్ణనీయధ్వాంత పరిభావితకజ్జలఖంజన్న కాళిందీకృష్ణ సా

రతమాలహేలా హాలకాలమార్జాల బలాహకద్రోణ కాక
ప్రకర ప్రకాశుండును, ఆచ్ఛోదన విహారసమయాభీల కర
వాలవిదార్యమాణ బస్తోరభ్రనైచికీ శశకీ శశశాదనసారంగ
వృషభమకసృగాలబిడాల విట్చరేట్చర క్రకరప్రకరవ పూర్జని
తలోహితబిందుసందోహ సంపాన మత్తకాక గృధ్రకోలాహ
లబధిరీకృత దిఙ్మండ లుండును, ప్రేష్యతర్జన గర్జన భర్జనస
మార్జితా సంతాతురధావన్నిఖిలాశా సమాగత వనీపకస
మూహుండును, ఆసేతుహిమాచల మధ్యాఖండ భూమండ
లస్థదివ్యభవ్య పుణ్యక్షేత్ర యాత్రాయాత సద్బాడబకేదా
రకాదంబినీ ఝంఝానిలుండును, హితామాత్య పురోహిత
దర్శకసేవక భారిక నైష్కికాంతర్వంశికశుక మనోరథవల్లరీ
కరిణపూరణీ ధరణీరుహుండును, పిశునదుర్జన ఘాతుకవంచ
కఘారితయధాజాత మితంపచమలిమ్లుచరక్షణదీక్షాబద్ధకం
కణుండును. విప్రకృతసుచరిత్రా నికర మనోవ్యధమాత్ర
దైనందిన క్షీణాయుర్ధన సంపద్విశేష చలిత స్వాంతుండును,
క్షుద్రవనితాక్షీణ వికటకటాక్షవీక్షణా శనిజత శరీరమహీధ
రుండును, తిరస్కారకుపితసకలసుకవినికరభీషణపరుషభాషావి
శేషశప్తుండును నీచానర్థోన్మత్తప్రలాపకలాప నిష్ఫలీకృతస
ర్వకాలసర్వావస్థుండును నగుదుర్మార్గుండను ఏడుదుర్గుణంబుల
న్నియుమూర్తిభవించెనోయనవెలయుచుండు॥ 54

సీ. అఖిలదుర్గుణములకందివేసినచేయి,
యంహములకుమూలమైనదుంప!

పరుల నుబీడించుపనికిపెట్టినపేరు,
దొంగతనమునకుఁదొల్లివేల్పు।
పెంకుటిండ్లకునగ్గిపేర్చడమునమేటి,
బఁడబూతులనుబేర్వడినపెద్ద।
విబుధులపాలిటవెలసినరాకాసి,
పెండిండ్లుపడఁగొట్టుపీడవిధవ।

గీ. పుట్టినట్టిబిడ్డకుఁబేరుపెట్టినవాఁడు।
తిన్నయింటికివాసాలనెన్నువాఁడు।
జుట్టుజట్లకుముడిపెట్టఁజూచువాఁడు।
కాఁడెదుర్మార్గనాముఁడుక్ష్మాతలమున॥ 55

ఉ॥ జారులలోపలన్ ఘనుఁడసత్యపువాదులలోనపెద్దవల్।
చోరులకెల్లమేటిపటుజూదరగాండ్రకునెల్లసద్గురుం।
దారయుహంతకావళికినాద్యుఁడుదుష్టులులోనరాజుడు।
భ్రష్టాకారులలోనఁబేరుగలకూళయతండుదలంపవల్పుడే॥ 56

ఉ॥ మెండుగపారులంగెడపిమేదినిసత్యముమాపుమాపిపె।
న్గొండలడాగిపాంథులనుగొట్టిగృహంబులనెల్లనగ్గికిం।
బండువుసేసిరుష్టులసెబాసనిమెచ్చిఘనంపుఁచూడ్కులన్।
ఖండలకుండలన్గనియుపేరువహించెనతండునీచుఁడే॥ 57

ఉ॥ గొట్టునుదల్లిదండ్రులను గొంకకయిచ్చునెకింతయేనియుం।
బెట్టునుబీదసాదలను బేరిముడిపీడుచుముప్పతిప్పలం।
దిట్టునుదండిపండితుల దిక్కుమొగంబయిపెద్దపెట్టుగా।
మొట్టునుసేవకాజనము మోదముదక్కుచుఖేదమొందఁగన్॥

ఉ॥ ఎప్పుడుజీవహింసలకు నేగును దారుణపాతకర్తుఁడై।
ముప్పుఘటింపఁ జేయు జనుమూలల దాగినవారి నేనియుం।
దప్పులు లేకపోయినను దప్పులు మోపుచుఁ బుణ్యకాంతలన్।
గొప్పలు వట్టి యీడ్చుకడు కోపియతండు ధరాతలంబునన్॥ 59

గీ॥ చూడవచ్చిన చుట్టాల నాడువారి।
నింటనుంచి రేయిచి నొడలెల్ల తడవి।
చాచి పుస్తెపూసలఁ ద్రెంచి సురనునమ్ము।
వాండ్రకిడుఁ జాకలకుఁ గొట్టి వాఁడు మిగుల॥ 60

గీ॥ అన్నమో రామచంద్రయటంచుఁ దిరుగు।
వారిచేఁ బన్నులను గొంచుఁ బైకమెల్ల।
యిచ్చకముఁ జెప్పు ధనికునికిచ్చివేయు।
కాకిఁ గొట్టి గ్రద్దకు వేయు కరణి ధరణి॥ 61

గీ॥ తెలివిగలవారలే రైన దిగువనుండ।
నున్నతాసనమున కెక్కు నోటలేక।
మత్తనాగ పంచాన్యముల్ మహిని దిరుగ।
చెట్టుకొనకొమ్మలకుఁ గోతి చేరునట్లు॥ 62

క॥ పనిలేకపోయినను దాఁ।
బనికల్పించుకొని పోవుఁ బతిగృహమునకుం।
గనమొకుగుములుసుజీలుసుఁ
జనవేపనిలేక పెక్కు సదనంబులకున్॥ 63

గీ॥ పుడమివారకాంతలుసొమ్ముపుచ్చుకొనుచు।
నియ్యలేదనివానినినేడిపింప।
వాఁడుసంసారసతులకుఁబైసయేని।
నియ్యకనెయిచ్చితినటంచునేడిపించు॥ 64

సీ॥ తనుదానుస్తుతియించుకొనుచుండునెవఁడన్న,
జుట్టనవ్రేలేనితట్టుఁదిరుగు।
భీదసాదలఁగాంచిపీడించునెవఁడన్న,
దృగ్యుగంబెవ్వానిదిక్కుఁగనును।
వనితలకడకల్లలనుబ్రేలునెవఁడన్న,
నలజింహ్వయెవ్వనియాఖ్యనెత్తు।
జూదానఁజేరుసంపాదించెనెవఁడన్న,
వక్త్రాబ్జమెవ్వానివైపుమరలు।

గీ॥ నెల్లదుర్గుణంబులకుఁబుట్టిల్లెవండ।
టన్నడెందమెవ్వానినేయెన్నఁబోవు।
నట్టిదుర్మార్గనాముఁడీయవనిలోన।
నరుఁడుమాత్రుఁడేతలఁపవానరుఁడుగాని॥ 65

సీ॥ పుట్టెడుకల్లునీపొట్టఁబెట్టితినంచు,
బట్టనెత్తినొకతెమొట్టుచుండ।
బట్టినిఁబట్టిచంపఁగనెట్టిరోగంబు,
పుట్టెనీకనియొర్తుతిట్టుచుండఁ।

గట్టబట్టలు లేనిపట్టుల నేయుండుఁ,
బట్టనంచొక్కటె నెట్టుచుండఁ।
జుట్టనిప్పిచ్చుటఁబుట్టఁబోదనియూష్పఁ,
గట్టచేనొకలేమక్కొట్టుచుండ।

గీ॥ వాఁడునిశవేళలనుదొంగవానిబోలెఁ।
గడుపికారులుసేయుచుఁగాంతలలుక।
మొకముపైఁజల్లుపేడనీళ్ళకలరితన।
యట్టివారేరులేరంచుమిట్టిపడును॥ 66

సీ॥ మాయప్పదెమ్మునీమచ్చమాయనటంచు,
నిరతంబుఁదిట్టనినీచుఁడొకఁడు।
మాయనుకుదవిలిమడిసిపోమవటంచు,
దుర్మైత్రిపోయనిధూర్తుఁడొకఁడు।
భార్యకునాకెడబాపితినీవింక,
మనుదువేయనట్టిమనుజుఁడొకఁడు।
నీవుగాల్చినయిండ్లునెగడలేదింతకు,
సరిలెమ్మనినయట్టిజనుఁడొకండు।

గీ॥ లేడువానిఁజూచినవేళవీడునందు
జననకాలమెట్టిదోగానిగనఁగరాదు।
ధరణిపతులైనమర్యాదఁదప్పినయెడ।
గుడ్డిగవ్వకుఁగొర్గాకుత్క్షోణిసేయుండు॥ 67

గీ॥ భువిని నాఘ్రాతశ్రోత్రుఁ డెవ్వఁ డటంచు।
నలువ యడుగ వానినిఁ జూపినాఁటనుండి
తర్జనీకరశాఖ ప్రూతంబుగాక।
పరగలేకున్న దది సేయుఁ బాపమేమి॥ 68

గీ॥ ఉగ్గుపాలతో నీగొనాలుదయమున్యో।
ముడ్డిదొడ్డిఁ గోజిల్లేళ్ళు మొలచుమాడ్కి।
ప్రతిదినంబునవింతగఁ బ్రబలసాగె।
బొమ్మజెముడులు నానాటఁ బొల్చుపగిది॥ 69

క॥ ఇమ్మహిఁ దుర్మార్గుగుణచ।
యమ్ములఁ గొని కొట్టితిట్టి యుడలు పరిచివన్।
హుమ్మని తన తల యెత్తును।
బొమ్మజెముడులు తెగనరక బొల్చకయున్నే॥ 70

ఉ॥ ఎప్పుడు వచ్చునో యిలకు నెప్పుడు గీములమంట పెట్టునో।
యెప్పుడు గొట్టునో మనల నెప్పుడు వృద్ధులఁ బట్టిచంపునో।
యెప్పుడు చెండునో శిశుల నెప్పుడు గొడ్డులఁ జావమోదునో
యిప్పరినుండలేమనుచు నేడ్చెద రెంతయు వాని బాధలన్॥ 71

గీ॥ శబరుఁ డిలకించు పక్షులచయము వ్రాలె।
బిల్లిఁ బరికించు నాఖులపిండు మాడ్కి।
విషధరముఁ జూచు మండూకవిసరమట్లు।
కలవరించు దుర్మార్గునిఁ గాంచు జనము॥ 72

వ॥ ఇత్తెఱంగునఁ బ్రజలు వెఱపునొంద నిఖిలదుర్గుణంబులు నిత
నికై కాంగ్రోలు పుట్టినవియోయాశ్చర్యమొంద ధూమకేతువు
ప్రకటమున చండంబున రాజ్యంబుపూజ్యంబుగఁ బరిపాలింపు
చుండెనత్తరి సతతసన్నిధానంబునకు గోభక్షకుని సముఖంబు
నకు నరభక్షకుఁడు వ్రాలె ముష్టిఘాతమాత్ర మరణిత నానా
వృషజాతుండును, దండప్రహార పీడిత నిఖిల పుణ్యక్షేత్ర
యాత్రికలిత ధరణీబృందారకబృందుండును, నిజకోర
ధానల హావిర్భాగఘటిత సజ్జనపారిణావిసకుండును, శశ్వద్దహ
నిత గృహారామనిచయుండును, స్వమాతృకామవిచ్ఛేదకుండు
ను, త్రిష్టమాత్రుండును నగు ముక్పోభయను విప్రుఁడుదయించి॥

మ॥ కనియెన్ లోహితనేత్రు నుష్ట్రకృతమనఃకంజాతసన్మిత్రు నా।
ర్ధసంఘస్తుతిపాత్రు నవ్యయపరోరత్నాకరోద్భూతసా।
జ్జంభాస్వగ్భడబాగ్నిహోత్రుఁబటు ముశ్చారిత్రు నావిద్ధవా।
మానగాత్రుం దనమోరిలఘోరతరదుర్మార్గాభిదాపాత్రునిన్॥

చ॥ హరిగుణశీలుఁ గూరిరవికశావనలోలున శేషపూజ్యశే।
ఖరగణకాలుఘోరతరకాననఖేలుమృపాలవాలుసం।
పరిచితక్రమజాలుగురుభావితపాపజనానుకూలు స।
బ్బురముగనాత్రు పాలుఁగనిపొంగునఁబొంగెనునింగియంటగన్

సీ॥ క్షణములో మనుని భస్మము చేసినహరుని,
ఫాలనేత్రంబుగాపాడుగాత।

కనకకశిపుఁ జీల్చి కడునుగ్రమయియుండు,
నరహరిరూపు నిన్నరయుఁగాత।
సురలెల్ల దెసలకుఁ బరువెత్తఁ జేసిన।
హాలాహలంబు విన్నేలుఁగాత।
మహిషాసురుని జంపి బహుభీకరంబయిన।
శాంకరి తేజంబు సాకుఁగాత।

గీ॥ మానుచు గొజ్జులకడ గొల్లయట్టులరచి
మొగపుఁ దుంపరల్ వర్షంబు పోల్కెఁ బడఁగ।
బుడమి నాశీర్వదించి మిగ్గోభి మొగము।
చేటగా నెప్పదుర్మార్గు చెంతఁ లిచె॥ 76

క॥ వచ్చిన భూసురుఁ గనుఁగొని।
ముచ్చటకు మార్గుడపుడు మ్రొక్కులఁ బదివేల్।
చెచ్చెర నిడి విప్రాగ్రణి।
మెచ్చోటను బాసి వచ్చితి విచ్చటికేల॥ 77

గీ॥ కోటివరహాలనీయకుర్గుణధురీణ।
నిన్నుఁ బోలెడు శుంఠ నా నిలయమునకు
వచ్చునే నేఁడు మంగళవారమునుఁగ।
నాకుఁగాకన్యలకుఁ బెలెలోకమందు॥ 78

క॥ మీమాటలు శూలంబులు।
మీ మెట్టిన మొడశ్శౌన మ్మదిని మీయం।

ఘ్యూములతో యములుకిటి।

స్తోమమేడితకర్ధంబు బుశుంతాధ్యతూ॥ 79

శా॥ ఏయే వేశ్యగణంబునారసితి రేయేశిష్టులం దిట్టినా।

రేయేకొంపలయందుఁ జిచ్చిడితి రేయే చెర్వులంబూడ్చినా।

రేయేదారులకంపఁ గొట్టితిరి, యేయేతోటలంబీకినా।

రాయా దుష్టవిదుష్టచేష్టలను భ్రష్టా నాకుఁ జెప్పంగదే॥ 80

వ॥ అని యిట్లు దుర్మార్గుండు విన్నవింప దుర్బోధితల నాడించి తవ్రవతావంబు నిట్లని చెప్పందొడంగె॥ 81

సీ. బీదసాదలగాంచి వెలినూక నివచించి,

లంచపుసొమ్ము గ్రహించినాఁడ।

ముందునాకన్న తాంబూలంబుఁ గైకొన్న,

విప్రు చేతులఁ బట్టి విరచినాఁడ।

బాలరండలగర్భపాతనంబును జేసి,

వారిభూములఁ గొంచుఁ బ్రబలినాఁడ।

క్షీటులపైనున్న పెండ్లిండ్లు వడగొట్టి,

పూర్ణప్రతిష్ఠలఁ బొందినాఁడ।

గీ. కడలి మొలనూలుగానున్న క్ష్మాతలంబు।

నందుబూతులలోఁ బేరు జెందినాఁడ।

తలలుమార్చుటలోనన్న దాటువార।

లెందు లేరని బిరుదము నొందినాఁడ॥ 82

సీ॥ కరకరమనునట్టిగారెలేనూరైన,
ఘనమొప్పఁజిటికెలోఁదింపఁగనేర్తు।
బ్రాహ్మణార్థముమీఁద బ్రాహ్మణార్థంబును,
జెలఁగియొక్కదినానఁజేయనేర్తు।
మాటిమాటికినిసంభావనల్గొంటకుఁ,
గోటగోడలలీలదాటనేర్తు।
చెప్పినమాటనుజెప్పకమానాళ్ళ,
బద్ధంపుసాక్ష్యంబుపలుకనేర్తు।
గీ. క్రొంచెమూపిరియుండలేదంచుఁబలికి।
పీనుఁగులఁబీనుఁగులమంటఁబెట్టనేర్తు।
విధవలకుఁదియ్యమాటలుఁగథలుసెప్పి।
కరముబుజ్జమున్నగఁగొరగంగినేర్తు॥ 83

సీ॥ ముసలిముండలమీఁదదెసలఁజూపుటయున్న,
వల్లేరుపైబండినడకగాదె।
తనువడలిరిపెగాండ్రనుదిట్టుటయటన్న,
నంబికొండయదండనంబుగాదె।
తప్పుసాక్ష్యముపల్కిధనములాగుటయున్న,
షడ్రసోపేతభోజనముగాదె।
తడివస్త్రములతోడమెడలఁగోయుటయున్న,
జననముతోఁజనించినదిగాదె॥

గీ॥ ముక్కుపచ్చలారని ముద్దుపుత్రికలను।
వరుసవిక్రయించుటయన్న వ్రతముగాదె।
కుట్రమాటకుఁ జెవికోసికొనుటయన్న।
నిక్కమైనప్రార్వాచారఫక్కిగాదె॥ 84

సీ॥ కమలాక్షికూతురికన్నెరికంబుకై,
తిమ్మాజిరావును దెచ్చుటందు।
రాజగోపాలుసర్వస్వంబు దోమ్మరి,
నాంచారిదేవికిప్పించుటందు।
పురుషోత్తరావాలిపుస్తెసైతము ద్రెంపి,
యింటిలోపలినుండి యీడ్చుటందు।
చీకటితప్పుఁ జేసిన వాజపేయుల,
తిమ్మినిండగుకప్పుదింపుటందు॥

గీ॥ నాదురాయభారము నేర్పు నాదుపూర్ణ।
మైనవ్యవహారచాకచక్యంబు నాదు।
బాహుదండబలము నాదు పరమగుహ్య।
మైనమంత్రసాని తెలివిగానపడదె॥ 85

వ॥ ఇట్లు తనప్రతాపంబును బల్కి బాలకా నీశ్రేయోభిలాషిని గాన నీకుంగొన్నిధర్మంబుల మర్మంబులుపదేశించెద సమాహిత చిత్తుండవై వినుమనియిట్లనియె॥

సీ॥ నూనూగుమీసాలురానివానికైనను,
గామశాస్త్రంబును గఱపుచుండ్రు।

పైకంబుపోయినప్రాణంబుపోనను,
వానిలోభత్వంబుఁబాపుచుండ్రు।
సకలమాకర్షించిసన్న్యాసమిప్పించి,
సత్యవిరాగులసలుపుచుండ్రు।
పలుపన్నెలుంగలవ్యాధులనంటించి,
పరలోకమునకఁబంపుచుండ్రు॥

గీ॥ రవనిహారకాంతలుగాననట్టివారి।
కెప్పుడుపాదముల్ పిసుకుచునెలమిదట్టు।
ములనుమోయుచుభక్తిసేవలఁసలుపుచు।
కాలమునుబుచ్చుచుండుమాకఱ్ఱాళ్ళమిన్న॥ 87

ఉ॥ కొంపలుగాల్చుమీవిబుధకోటులదిట్టుచుబిట్టుమొట్టుమీ।
చెంపలువేయుమీపితనుజెంతలబోగమువారినుంచుమీ।
పెంపువహింపుమీప్రజలబిడ్డలగొడ్డులజావమోదుమీ।
కంపలుదార్లకడ్డముగగట్టుచుమర్త్యులదోచుకొంజుమీ॥ 88

మ॥ పరదారాగమనంబుగోరిసతులంపల్మారువీక్షింపుమా।
పరవాసంబునుజేరిసాదముబలేబాగంచుభక్షింపుమా।
పశులేరైనజనంగజూచిముదమొప్పన్ దారిశిక్షింపుమా।
పరసౌఖ్యంబులభించుదీనివలనన్ భావింపదుర్మార్గుడా॥ 89

శా॥ దారన్నెత్తినిబెట్టుకొంచుజననిందారోఁకంచుదూషింపుమీ।
సారాచారులదిట్టుదుర్వ్రతపరులంజక్కంగభూషింపుమీ।

వీరున్వారనబోకకుత్సితతతిన్వీక్షించిపోషింపుమీ।
దూరంబై చనుమీఫలంపుపనికిన్దుర్మార్గచూడామణీ॥ 90

మ॥ కనుమీకూకలొసంగివారసతులన్గారాముచేనిచ్చలున్।
వినుమీసజ్జనదూషణంబుశ్రుతికిన్విందొప్పనేప్రొద్దునన్।
జనుమీకూడునునీళ్ళులేకజనులంజక్కాడగాలెస్సగన్।
మనుమీనావచనంబుమీదగలుగున్మర్యాదదుర్మార్గుడా॥

క॥ పండితమండలిమెండుగ।
భండనమునబాధపెట్టివారిగృహములు।
ద్దండతమెరయగశిఖికిం।
బండువుసేసికడుపుబ్బపకపకనగుమా॥ 92

క॥ ఈవుగుడుపనిపదార్థము।
నీవసుధాస్థలిమరొక్కరైనగనం।
త్రోవంగనడ్డుపఱుపుము।
సూపృపమునుగడ్డియందుశునకముపగిదిన్॥ 93

గీ॥ నీకుదుర్మార్గనామంబునిజమటంచు।
ప్రజలుగుంపులుగూడుచుబలుకునటుల।
పలువిధములనేబోధించుపనులయందు
పట్టుబూనుమీనీపాడెకట్టుదాక॥ 94

ఆ॥ ఎక్కువగనుజెప్పనేలబల్కెదవిను।
మొక్కమాటలోననోరిశిష్య।

మంచిచెడ్డ చెడ్డమంచిగా జేసిన।
నిన్ను తండ్రిదలను దన్నె నండ్రు॥ 95

ఉ॥ ఎచ్చటకేగ నన్ని సుఖలేంద్రఖరావరకు త్రిశ్రోత్రమా।
ప్రముచ్చిలియాకతాంబుదోరమూర్ఖదుర్జనచక్రవర్తినీ।
చచ్చుటయెన్నడో గదరచక్కనినీతలమంటలకన్నులిం।
పెచ్చగజూతుమాయనుచునెల్లరుదీనవసేయునెంతునిక 96

వ॥ ఇట్లు దుర్బోధి పలుతెరంగుల నుపదేశించి స్వస్థానంబునకుం
జనియె నంత॥ 97

గీ॥ పాంతకులకు నెన్నగవిమబ్బినట్లు।
దొంగలకుజీకువాలులుదొరకినట్లు।
కోతులకుమద్యపానంబుగూడినట్లు।
పుడమిదుర్మార్గునకుగురుబోధమబ్బె॥ 98

గీ॥ తొల్లికన్న వేయిమడుగులల్లరిగను।
వాడురాజ్యంబుసేయంగ ప్రజలుతద్దు।
ణాములబొందిరిమందుకైనసుకమానవ్య।
డెంపు లేదుదీనపలకుసందియంబు॥ 99

క॥ ఏజాడ రేడువడచును।
యాజాడనెలోకముండునారయగయథా।
రాజాతథాప్రజాయను।
భూజనవాదంబుపొల్లుపోవునెయధిప॥ 100

వ॥ అత్తరి॥ 101

చ॥ తనభువిఁజూడఁగాంద్రకునుదంభులకిత్తురటంచులచ్చియుం।
దనుహృదయంబులో నెపుడుదాచుచునుందురటంచువాణియుం
దనుపనిలేనికార్యములధారనుబోయుదురంచుశక్తియుం।
గినియుచుభక్తులన్వదలిఖేదములన్వనభూమికేగగాన్॥ 102

గీ॥ కమలములులేనిసారసాకరమువ్రాలె।
జీవనములేనిస్రోతస్వినీవిధాన।
తమపడంతులులేకున్నతమగృహంబు।
లున్నకన్నారగాంచినిట్టూర్పులెగయ॥ 103

గీ॥ శక్తిశక్తియంచుచంద్రచూడామణి।
లచ్చిలచ్చియంచులచ్చిమగడు।
వాణివాణియంచువనజాసనుండును।
వగలతెగలమిగులపొగిలిరపుడు॥ 104

గీ॥ పడతిలేనియట్టిపండువుదండువు।
చానలేనియట్టిశయ్యకొయ్య।
పొలతిలేనియట్టిభోగంబురోగంబు।
భామలేనియట్టిగీముపాము॥ 105

క॥ అనిపెక్కుతెరంగులనా।
వనజాసనవాసుదేవభర్గులుచింతా।
వనధిమునిఁగికొంతదడువు।
మనమునదలపోసిగహనమార్గములరయిన్॥ 106

క॥ ఒక్కరుపోయినజాడను।
రొక్కరెఱుంగకచనజననువిదానన్నుం।
చిక్కొనరించిచనదగునె।
యక్కటరావేయనియెడీయార్తస్వరమున్॥ 107

క॥ వినినలువనాపగిదియీ।
జనుడెవడో కాంతకొఱకునం తాపమునఁ।
వనములదిరిగెడుచూచెద।
ననిదవ్వులకేగియిట్టులనియెంబ్రీతిఁ॥ 108

ఆ॥ అయ్యమీరలెవ్వరడవిలోజరియింప।
నేలనన్నుబోలిజాలినొంది।
యనినతననుమూఢుడనియెంచివెన్నుండు।
గోలబెట్టనేలకొడుకుగుఱ్ఱ॥ 109

ఆ॥ నాకుసుందరాంగినీకుప్రేముడితల్లి।
కడలిచూలినన్నుకడకుద్రోచి।
యిచ్చవచ్చినట్టులేగెదానెచటికో।
గానవడతికొఱకుకదలినాడ॥ 110

వ॥ అనిన బ్రహ్మాయిట్లనియె॥ 111

గీ॥ వడతికైచింతనొందునిర్భాగ్యశ్రుతికి।
తల్లివార్తలువినబడితెగనివెతల।
పాలొనర్చెసాగరమీదువానివీచి।
కలరుచెంచిముంచువగిదికట్టకట్ట॥ 112

వ॥ ఇట్లు పరమేష్టి పెద్దయుం బొద్దునేలంబడి చింతిలుచుండ చే
తులు త్రేపవెత్తి బాలా యేలాయీలీలగోలబెట్టెదవు చీకటు
లుపోయి వెన్నెలలు రాకయుండునే మన మిరువురము కలిసి
లక్ష్మిసరస్వతుల నారయుద మమ్మని వెన్నుండు సుతునితో
డ పయనంబై యీశాన్యాభిముఖంబుగా జనునెడ॥ 113

గీ॥ అమలగుణశీలభక్తదయాలవాల।
మహితరిపుజాలమధుకరమంజువాల।
యేలయీలీలవల్లిమలబాలరాదు।
కరుణయనిచింతిలుశివుండుగాననయ్యె॥ 114

క॥ అత్తరిఁజిత్తజజనకుడు।
చిత్తజవైరినిగనుగొని క్షేమము బావా।
తత్తడిలేకనెవచ్చితి।
విత్తెరగున హేతువేమియేర్పడచెప్పుమా॥ 115

క॥ అనవిని పురారిహరినిం।
గనినీపైదోడుజూడగానకయిట్లీ।
వనభూములకే తెంచితి।
జననాంతరకర్మమిట్లొనసల్పెను బావా॥ 116

గీ॥ ముద్దుగుమ్మలేనవ్వులమోముజూడ।
కున్న నీమేనుపై యాసనున్న సువ్వే।
కూడునీళ్ళునులేక నేచేడెనెమకి।
దవులువ్యసనంబు చేపాండుతనుడనైతి॥ 117

వ॥ అనినమురారి యిట్లనియె॥ 118

గీ॥ అయ్యమేము సుభామలసరయువచ్చి।
నారమీకానగానము వారినెందు।
మూడువంక్తులలిపియుండెము వ్వారకును।
నెక్కచందానలేలేందు షిక్కలేల॥ 119

క॥ అనిహరిహరునిర్ణైతము।
తనవెంటనిడుకొని యేగదాకుణమునుగుకా।
వనసీమలకుంగాంతా।
గనకంబులపై నెవరికిగలుగవువలపుల్॥ 120

వ॥ ఇట్లుం(జనిచనివారు॥ 121

ఉ॥ చంకనుదుడ్డుకఱ్ఱనుభుజంబునసల్లని పెద్దకంబళిన్।
పొంకముమీరనెత్తిపయి ముంతను బట్టిధరించిజొంపమున్।
చింకిరిచెప్పలందొడిగిచెప్పకనేతనగొల్లజాతిని।
శ్శంకముగాంబ్రకాశమునునల్పెడిగొల్లనిగాంచిరొక్కచోన్॥

క॥ కనివానిపజ్జకుంజని।
వనమువనెంౖదెనగంపెవనితాత్రితయం।
బునునావుడుగొల్లపలికె।
వనితలగినితలనుగానపలుకకుడింకన్॥ 123

క॥ అల్లదెబాగుగచూడుడు।
నల్లనిమానులుగనపడునాచేచాయన్।

మెల్లగనల్లనియొజ్జని।
తెల్లనిదయ్యాలుమూఁడుతిరుగుచునుండున్॥ 124

సీ॥ అవిగనినయంతమాఁగుండెలదరుచుండు।
బమ్మరాకాసులే మొమాఁపాలబడియె।
నీళ్ళునిప్పులేక నే పెక్కునెలలనుండి।
కాపురంబీడనేయుండెకర్మమకట॥ 125

క॥ ఆపలుకులు దాఁజెవినిడి।
శ్రీపతిముదమొందిధాతశితికంఠులతోన్।
వాపోవజనదికయనిన।
మీవంబునకేగిగాంచెమొలతలనచటన్॥ 126

గీ॥ తావులనుబాసికీర్తులబాలుజేసి।
యడవులనుడాసిరావంగన్యాయమొక్కొ।
చండికారమూఢారతీసాధ్వులార।
పుణ్యవతులారయమరాగ్రగణ్యలార॥ 127

క॥ ఇటులంబెక్కుతెరంగుల।
కుటిలాలకలారయంచుగోలంబెట్టం।
గటగటయొకింతయుశ్రవణ।
పుటస్థలినిజేర్పరయ్యుమువ్వఃసుదతుల్॥ 128

క॥ అప్పుడుధాతసతినిముద।
మొప్పంగనిపల్కెనిద్దియువిదలకగునే।

చప్పుడుచేయకరమ్మిక।
తప్పులగునలువురులోనతరలకయున్నన్॥ 129॥

వ॥ అనిన సరస్వతి యిట్లనియె॥ 130

ఆ॥ చాలుచాలుమీవచనములురవ్వంత।
కట్టిపెట్టుడింకగుట్టులేల।
బట్టబయలుగాదెప్రజలచిత్తంబులో।
మెలగనింకనామతలబుకాదు॥ 131

క॥ తానభ్యసించినచదువు।
దానంబీయంగలేకతనశిష్యులకున్।
గానన్గుహావిత్తముంచం।
దానందనకుక్షిలోనదాచునకుడాగిన్॥ 132

వ॥ అంతరమాకాంత యిట్లనియె॥ 133

గీ॥ కుత్సితతతికిదుర్జనగోత్రములకు।
ద్యూతపరులకుసన్మార్గదూరులకును।
పొమ్ముటాలులకిత్తురుపుడమినన్ను।
వారిగీములవానంబుపడయలేను॥ 134

క॥ పదపడివరుగనిదుర్గా।
సుదతీమణితానుబల్కెక్షోణీస్థలినే।
బ్రతుకంగలేనుధూర్తులు।
మదమునకుపార్శ్వపఙ్క్తిమానువుమరునన్॥ 135

గీ॥ జగతిదుర్మార్గనాముండుచచ్చుదాక।
యిచటనేయుందుమందురానేలననిన।
దేవతలుమువ్వురచ్చటవావనమగు।
తపముసేయసాగిరిముందుదారిలేమి॥ 136

వ॥ ఇత్తెరంగున కాలపక్షంబున హరిహరబ్రహ్మలుసైతము దుర్మార్గుండు విగతజీవుండయి ప్రజలుసన్మార్గవర్తనులగు పర్యంతంబెన్నరానియుగంగదల ననుభవించిరి కాదే యేనుగువేటబడి కొట్టుకొనిపోవుచుండ నక్క పాటిరేవడిగిన చందంబుగానుండె నీమాటలు గాన నికవగపుడుగుమని యూరడించునవివేకి హరిశ్చందనరేంద్రుండు తరువాతవృత్తాంతంబడిగిన నతండిట్లనియె॥ 137

గీ॥ ధరనుదుర్మార్గునకునెప్పుదగుననంగ।
గలడుగాదిలిసంగడికాడుకుమతి।
నాగశ్వానములనుమించునమ్మకంబు।
చేతదనరుచుండునుదనచేతవలన॥ 138

వ॥ ఒక్కనాడు దుర్మార్గుఁడును తనసంగడికానితో గూఢధుత్తూరాస్ఫోటావల్లు జాజి గన్ధికోగ గన్ధానిర్విణ్ణా శ్వదంష్ట్రా వహ్నిసంజ్ఞికా భృంగరాజవిషాణీ కాకాంగీ వత్సాదనీ సంస్పర్శదుః స్పర్శహ్యాఘ్రపుచ్ఛవజ్రద్రుమప్రముఖ నానావిధద్రుమ విరాజితంబును దంశమూషికా కృకలాసోర్ణనా భకర్ణజలూకాశూకకీటకర్కరేటు సక్రృత్సజగణ్డోలి భృంగారిజ్యో

తిరెంగిణ ముఖ్యజంతు సంతాన సంకులంబును నగువనంబు
నకుంజని యందలితరు విశేషంబుల నెచ్చెలికి జూపుచునిట్టు
లనియె॥ 139

గీ॥ ప్రసవమకరందమానంగభసలపఙ్క్తి।
వ్రాలిమఱమాలమాడుచునేలమీద।
బడుటకతమునమ్మెదల్ ప్రచురనీల।
దేహకాంతులదనరుటదెలియనయ్యె॥ 140

ఉ॥ దానిసుసౌరభంబుబలెదానిదళాంచితశాఖికాప్రభల్।
దానిసుమాళివృద్ధియహదానిమధుస్రవతత్ఫలంబులున్।
దానివిశాలమూలములుధారుణినేలెఱుఁలందుగల్గున।
ద్ధానికసింతచెట్టునుసదాతలపోయరెచూడునెచ్చెలీ॥ 141

గీ॥ కాలుపెట్టినయంతనేతేలుకుట్టి।
నట్టిపోలికసలుపుచునహాహాయిచట।
నెందుజూచినకౌతుకమొందజేయు।
స్వాదుకట్టకతరువులుసంగడీడ॥ 142

గీ॥ వీకనున్మత్తతరువులయాకులెలమి।
తెచ్చిగిద్దెడురసమునుదీసిత్రావ।
తినడుఘుననామమంతసార్థకమ్ముగాక।
మనుజునున్మత్తుడై క్షణమునరణమొందు॥ 143

క॥ మిక్కిలిజారత్వంబున।
లెక్కింపగకోటగోడలీలగదాటన్।

గ్రక్కునఁగాయముగాఁగను।
జక్కఁగ దాఁకికికసింతిసహకారిగదా॥ 144

సీ॥ దొంగతనమును గావింపదొంగదొంగ।
యనుచు నింటివారెల్ల సరుగునబరచు।
ఘనముగలవారి వాలిటికల్పితంబు।
గానె యిరాబొమ్మ జెమ్ముమనుచుఁ గంబెకుమతి॥ 145

గీ॥ దేని కాయలవలననుదిట్లు మనము।
చవితిపండుగదినమ్మునఁ భువినితిరుసు।
మట్టిపల్లేసుమానుల నరసినావె।
నాఁడుగాదిలిచెలి కాఁడ మోదమెసఁగ। 146

క॥ సీతాకోకచిలుకలతి।
చేతఃకౌతుకముతోడ జెలగుచునుండుం।
ఖ్యాతిమయి నిగుగుచుండిన।
భూతలమునవీనిఁ బొంకున్నాఁగడఁ క్వైశనే॥ 147

వ॥ ఇట్లు వనవిశేషవీక్షణాసౌఖ్యాబ్ధిని మోలలాడుసమయంబున॥ 148

చ॥ తొనతెను కాంతిదక్కులకుదగ్గఁ నల్లనిచాయనీయఁగా।
దనతనుగంధమింతియును దాఁకిననారలు చచ్చుచుండఁగా।
.దనచను దోయి విశ్వమును తద్దయుఁ శుభ్రము సేయుచుండఁగా।
జను చెలినోర్తు గచ్ఛపొదచాటువఁగాంచి బతేబతేయనెన్। 149

సీ॥ ఉల్లిపనములో జోరిగయుండుఫక్కి।
పరగనత్తలకొలనులో బకముభంగి।

కాఁకినుండుసృగాలమ్ముకరణినలరి।
యవ్వనమునమున్నకుమాషినరసియపుడు॥ 150

గీ॥ గుటకలనుమింగిరొట్టలకోట్లకొలది।
వేసిరోమముల్ భూదారవిధమునిక్క।
పొడవగాఁబ్రత్తికాయలబోలుకనుల।
రెప్పవేయకవీక్షించెనప్పుడెలమి॥ 151

గీ॥ గార్ధభముస్వరమునకన్నకడిదివేయి।
రెట్లధికముగావిన్నఁనెనట్లుదోఁచె।
మున్నునాచేటచెవులకునెన్నదీని।
స్వరముకాబోలునాకారచాఁమేమి॥ 152

ఆ॥ దీనిబల్కరింపదిట్టునోకొట్టునో।
మెట్టునొసిగచేతబట్టుకొంచు।
నెగసితన్నునొకడుపగచేతలాగును।
రక్కొనొకనుపెట్లునిక్కమిపుడు॥ 153

సీ॥ కలికిమొగంబుశాఖామృగంబునుబోలు,
చెలియకన్నులనూడిబిలమునేలు।
కోమలికంఠంబుకొక్కెరలనుదూరు,
చెలిచన్నులుసారకాయలనుగేరు।
కాంతదేహముచాయకరిదూపమునుమించు,
మెలతకరములుకట్టెలనుబెంచు।

చేడియమధ్యంబుచింత మొద్దునుగోయు,
ముదితస్వరముఖరములనుదోఁయు॥

సీ॥ ఔరయీయందమీచందమవనివదవ।
నాటిక్రొత్తవిధవకైవనాస్త్రికాదె।
వగ్గుబమ్మచేసగునెయీపగిదిదలప।
యమునిచేననితలచెదనతివసృష్టి॥ 154

సీ॥ చానగాదిదిజమకోలవానగాని।
యింతిగాదిదియిడుములదొంతిగాని।
యన్నగాదిదివలకాటిమన్నగాని।
కొమ్మగాదిదిబోడిపెద్దమ్మగాని॥ 155

సీ॥ చెలియవదనమిత్తడిసిబ్బిచెన్నుదన్ను।
సఖియకనుబొమల్ధ్వజములసౌరుగేలు।
మెలతమైచాయబొగ్గులమించునెంచు।
నువిదనడకగాడిదనడవొప్పుదెప్పు॥ 156

॥ నడకలుపిచుకలబోలును।
నొడలన్నదిదుమ్మకట్టెలోయననొప్పం।
నడుమదిజెప్పందరమే।
గడుపెద్దగుమద్దిరోల్కైవడిదోచుఁ। 157

వ॥ ఇట్లాకురూపి సౌందర్యం బభివర్ణించుచు పిసితఖండంబుడా
సినగృధ్రరాజముం బోలెడావి వజ్జకుడాసి॥ 158

గీ॥ ఇంతిపేరేమికాపురంబేడననగ।
గొబ్బిపిప్పిపన్నులజిగిగ్రుమ్మరిలగ।
బిందువులువర్షధారలైవెడలరాల।
ఘోషులైపారతెన్నుగుడ్లెఱ్ఱజేసి॥ 159

క॥ తిట్టివతిట్టునుదిట్టక।
తిట్టెనుబారలనుజాపితిన్నగపదివేల్।
చట్టువలుబ్రద్ధలైచన।
గట్టాకాముకులకెందుగలుగవృఘనముల్॥ 160

వ॥ అప్పుడుదుర్మార్గుండిట్లనియె॥ 161

గీ॥ వడతినాలాయిచిత్తంబుబట్టియీడ్చె।
నీదుచూపుబరికెయింతనెమ్మిలేక।
బిఱ్ఱబిగిసిచచ్చినబఱ్ఱెపిల్లబయిలు।
కటికచండాలుడీడ్చెడికరణినకట॥ 162

ఉ॥ కోకిలమించుమైయొరపుకుక్కుటజాలమునొంచుకోపముల్ ।
జీకటిపెంచుహాసమునుజిన్నెలువన్నెలుజూడప్రాణముల్।
పీకుచునుండెనెప్పుడునుబిగ్గగవుంగలిదేవుజూపుమీ।
కాకనుపీడమీపడతిగాళ్ళనుగొట్టినమొద్దుకైనడిక్॥ 163

గీ॥ అతివనినుజూచినంతనెయావురమని।
పొరలుపొరలుగాతోసంబుపుట్టెనుక్క।
పెట్టుగామాటిమాటికివిసుగులేక।
కరముకడుపునొప్పితెరలకరణిధరణి॥ 164

గీ॥ నీదురూపంబు గాంచిన నిముసమందె
తెరవ నీయభిధానంబు దెలియదయ్యె
తిమ్మని మొగంబుఁ జూచినత్రుటికలోనె
వెఱ్ఱివిధవయైనను దాని పేరు గనడె॥ 165

గీ॥ ఇటులఁ బాధించు దుర్మార్గునీసు లెత్త
మాతులకు చేతులను సాచి ముదితయపుడు
బోర్లఁబడఁ ద్రోచె బాపురె పాతకియంచు
లెక్కఁబోక్కఁడు రక్తంబుఁ గక్కునట్లు॥ 166

క॥ ఈలీల న్నేలఁబడియు
దా లేచి మెయి తుడుచుకొని తరుణీరమ్మా
మ్రోలకని కాముకస్యకు
లో లజ్జాయను బుద్ధో క్తి ధ్రువముగనయ్యెన్ 167

గీ॥ ఇలను శ్లేష్మంబులోఁ బడ్డయీగ రీతిఁ
బరగఁ గుడితిలోఁ బడ్డ బల్లి భాతిఁ
గొరలిబోనులోఁ బడ్డ గిరిక భంగి
నః విదనీయందలితమినేనుంటి నిపుడు॥ 168

గీ॥ వెఱ్ఱిపట్టిన శ్వానంబు విధిని భూత
మావహించిన మనుజుని రీతిఁ బందు
నిప్పుఁ ద్రొక్కిన ప్లవగము చొప్పునిట్టు
లున్న నా మీఁదఁ గారుణ్యముంచ వేల॥ 169

గీ॥ పొలఁతి నేఁ డేడుపువ్వులఁ బోలు నీకు
దృష్టి చేతనన్ను నొకింతఁ దేరి బాగ
గంటి వేని నేకాలంబు నింట నుండు
పాడిబత్తెవగిది చూచువాఁడ నిన్ను॥ 170

క॥ నిన్ను మహామూర్తి పగిది
నెన్నఁగఁ జూచుచు నవిరళమిలలో నీకన్
సన్నుతులఁ గుచు నుంతును
దిన్నఁగను చెప్పక్రింది తేలు విధమునన్॥ 171

గీ॥ ఇట్టు బార్థింపఁ బెడ చెవిఁ బెట్టియతివ
వక్షిచందానఁ బలు వెత్తి పాఱు నూతి
లోపల నుదాగియుండ లోలోన దుఃఖ
పడుచు దుర్మార్గుఁడు వెడలెఁ బడఁతి కొఱకు॥ 172

ఉ॥ పొలుపగు తుమ్మలార నిమ్మమష్టి మహీజములార దీర్ఘపి
చ్ఛిలతరులార గోక్షురకచిత్రకతూదములార సారఫే
నిలమదనార్కపర్ణ గుడనింబములార వరాకి మీఁదు నీ
డలఁ గనిడాగియున్న యెడ డాయక చెప్పరె మీఁకు మ్రొక్కెదన్

సీ॥ సూచీబిలముఁ బోలు సొగసుఁ గన్నులదాని,
నీక్షించినారె జోరీగలార
గార్దభములదూఱు గమన వైఖరిదానిఁ,
బరికించినారె కుక్కరములార

కటిభాగ్గులను గేరుకాయదీప్తులదాని,
వీక్షించితిరె కాకవితతులార।
దధిభాఁడమునబోలుతలనెరిసినదానిఁ,
జెలఁగికాంచితిరె కౌశికములార॥

గీ॥ పికుఫీమెకములుకొక్కులుకొక్కరాయు।
వాకణంబులుక్రూకీఁచీకువాలు।
దివ్వెయార్పులుకూకటుగువ్వలార।
వెలఁదిఁగాంచరె మోపిల్లిపిల్లలార॥ 174

చ॥ అలమునబారికిందవిలిహాసతిహాసతియంచరణ్యమున్।
గలయఁచరించి కాకములగద్దలనీక్రియవేడివేడిబి।
ట్టెలుఁగునదేవుఁడాయనుచునెంతయుఁబెద్దఁగగొంతునెత్తివా।
డిలవిలపించెనశ్రుకణమేఘలుగాఁబ్రవహింపనత్తరిన్॥ 175

గీ॥ అతివనీకంపునాకింపటంచుఁజేరి।
నట్టిపన్నెడబాయుటన్యాయమానె।
నీవిఁకనురాకయున్ననీనిముషమున।
చానగొంతుపినుకుకొనిచచ్చువాఁడ॥ 176

చ॥ అనియునివార్యమానమదనానలతప్తశరీరుఁడైమనం।
బునఁగలదుఃఖభారమునఁబొక్కుచుదిక్కులనెల్లఁజూచుచున్
వసమునఁగాంతగానమిశవంబువిధంబునవాఁలిమూర్ఛలెం।
గననుకాళికాపదలుగాకసుఖంబులుగల్గఁబోవునే॥ 177

గీ॥ ఇటుల దుర్మార్గభూమీశుఁ డిలను వ్రాలు।
నేమిదో చకసుమతి దా నేగిపోరి।
వర్గమునకీయుఁ గంతెంబు బయలుపఱుప।
శాంతలు విధవలను జనిచూచి వానిఁ॥ 178

సీ॥ భూతంబు పట్టెనీపుఁ గుఁ బాధమునకంచు,
దయ్యాలధర్మాలు తెన్నో పలికె।
వాటంబు హెచ్చెనీపాటచ్చరునకంచు,
వైద్యాలవంగయ్య వరుసనుడివె।
గ్రహములు చాలపీడితునకటంచు।
జోస్యులసుందరయ్య సారిదచెప్పె।
చప్పఁగాఁ జచ్చెనీశగణోత్తముఁడంచు,
శవములశంభన్న సాటెవడిగ॥

గీ॥ నప్పుడెల్లమ్మగారిపుల్లమ్మయింటి।
యాయమనెట్టిరుగ్మతచేతఁబోయెననియె।
కాదనయమాయెమావిస్సిగాడికప్పు।
డంచుసూరక్కగారిసుబ్బక్క పలికె॥ 179

గీ॥ అపుడువింతలమారివీరమ్మగారు।
కారణంబును సుమతిని జేరియడిగి।
తెలిసికొనితురూపినెమకి తెచ్చి రాజు।
నెదుటఁబెట్టంగలేచి వాఁడిట్టులనియె॥ 180

చ॥ ఖరుఁడు నిశాతబాణముల మాటికి మాటికి గ్రుచ్చె నా విభా।
కరుఁడు కరంబు నాతపముగా యఁగఁజొచ్చె నరిష్టగృధ్రజా।
తరవములెల్ల దిక్కులఁ దారుణమై కడు హెచ్చె నీదు సుం।
దరపులను జూడ నాకిపుడు తప్పదు మృత్యువు వచ్చె భామినీ॥ 181

సీ॥ ఈరీతిఁ బ్రార్థింప నిష్టపడక యున్న,
కాంతను గడును గంగమ్మగారు।
చాడీల సాత్త్వనిశాంతాఫలముగారు।
తలగొట్లమారికాంతమ్మగారు।
జగడాలజంగమజమ్మాజానికమగారు,
చక్కట్లమారిపాజమ్మగారు।
మొదలైన విధవలు మోహవాక్యములాడి,
మెడలు విరిచి యొడంబడఁగఁ జేసి॥

గీ॥ పరిణయముహూర్తము ధ్రువంపఱచి పెండ్లి।
పనుల సటఁ జేయఁగడఁగిరి బ్రహ్మపెండ్లి।
ముడులు పెట్టఁ ద్రెంపఁగ స్త్రీల ముండలనుగ।
గొందఱి నెవరించెను గాదె క్షోణియందు॥ 182

క॥ ఆ పెండ్లికి భూదివిజులు।
రూపాజీవలు దెసలను మ్రోతలు సెలఁగన్।
బాపురె యనఁగన్ వచ్చిరి।
బాపల నీగల గణికలవలయు నెపిలువన్ 183

సీ॥ పెట్టినఁ బెండ్లియుఁ బెట్టకుండినశ్రార్ధ,
మనిదయనిర్దయననెడివారు।
కాసుతక్కువనీయఁగోసాఁబచ్చుతో,
రణములఁ ద్రెంపుచుఁ బ్రబలువారు।
మొదటితాంబూలంబుమిట్టలేదంచుదో,
మ్మిదపయుష్ఠమునోట్లమొదవువారు।
మాయూరికెప్పుడుమామూలుశ్వేతంబు,
సంభావనయటంచుఁజాటువారు॥
గీ॥ తాతముత్తాతలచెమటఁబాతగిలిన।
రోతశాలునంసముననారూఢివేసి।
శాస్త్రిభిదలనువచ్చిరచ్చటికివేడ్క।
వారములలోనమంగళవారరీతి॥ 184
ఉ॥ తట్టెడుబూదిపెట్టితనతాతలశాలువు బోడిబుఱ్ఱకుం।
జుట్టికకుద్దతిన్ జనులఁ జూచుచుతెరంగననంగవస్త్రిమున్।
గట్టివిచక్షణుండువలె గ్రంథముపొంకముమీరఁ జంకలో।
బెట్టిముదంబుతోడఁ బృథివీసురుఁడొక్కఁడువచ్చెనత్తరిన్॥186
గీ॥ ఎలమిఁబుంశ్చలీసుతులుశిష్యులయితన్ను।
గురువటంచునుగొనియాడగరువుమొప్ప।
లేచిసంభావనకుఁ గేలుచాచెనప్పు
డఖిలదుర్గుణస్థానిపేరావధాని॥ 186
గీ॥ బ్రాహ్మణులకునొసంగుసంభావనంబు।

వ్యర్థమైనవ్యయము వెలపడఁతులకును,
ప్రేమనిచ్చినఫలదము వీంద్రఁబిలుత।
మంచుఁబెద్దలు వేశ్యలనాడమనఁగ॥ 187

సీ॥ వ్రణములకీగలువ్రాలఁదోలుచొకర్తె,
లయలేక చేట తాళంబువైవ।
లంకపుగాకునుగొంకకనములుచుఁ,
బణ్యాంగనయొకతె పాటఁబాడఁ।
గంటిపుసులనుమేల్కట్టుచేఁదుడుచుచు,
వెఱ్ఱిచూపులనొకర్తె యిఱ్ఱిచూడఁ।
బాదంబుకుంటిచేఁబడుచు లేచుచొకర్తె,
శివముగొన్నవిధానఁ జిందులాడ।

గీ॥ మొక్కవలెరా వ్యమీయంగ ముసలివాన్య।
గాడుతమ పేరుఁజనుపుచు గంతువైవ।
సీతపంక్తునునమలినకోతులవలెఁ
బండ్ల నికిలించినగిరిసభాసదులట॥ 188

సీ॥ నాచాయవీక్షించియీచానదండంబు,
పెట్టలేదంచునుఁబేలెనొకఁడు।
ముందుగానారూప్య మింపుఁజదువలేదు,
పట్టువట్టెదనంచు వాగెనొకఁడు,
మొన్ననూరేగునప్పుడుగుమ్మమును దాటి,
నిలువఁబడిరటంచుఁబలికెనొకఁడు।

వీండ్రయింటికిరాత్రివేళ్ళఁగాపార్యాద,
చేయనేలేదంచుఁజెప్పెనొకఁడు।

సీ॥ తలకుఁబోఁగరెక్కఁగాఁపుఁదప్పకొక్క।
తేపతలయుంటివంగాసితీరవన్ని।
రోగములటంచువిటజాతియూహిఁజేసి।
గుడగుడాలోచనముఁజేయఁగడఁగెనపుడు॥ 189

గీ॥ గణికనృత్యంబుముగియనాక్షణమునందె।
పురముఁజేరంగమనముత్తరమునొంద।
మానినీమణితోడదుర్మార్గుఁడపుడు।
బంధువర్గంబువెంటరాఁబయలువెడలె॥ 190

క॥ అతఁడటుబోవుచునుండగ।
క్షితినొకవైఖానసుండుజీలులతట్టం।
గుతుకంబునవెత్తినిడుకొని।
వెతవచ్చుననుచువచించువిధమునవచ్చెన్॥ 191

క॥ అంగనతోఁగవగూడిన।
చెంగిలిదుర్మార్గురాకవినిపురజనులు।
పొంగుచుమూఁగిరిచుట్టును।
మెంగిలియాఁతునకునీగలేతెంచుక్రియన్॥ 192

శా॥ చేరన్వచ్చిరిమొండిగోడకడకున్శీఘ్రంబదుర్మార్గునిన్।
గూరిరాగేసరచక్రవర్తినిఖిలున్గోరాజవైవస్వతుం।

ఘోరాకారువిరూపుకుత్సితమతిఁగుంజాంతనంచాయనిఁ।
దారాయుక్తునిజూడగానుయువతుల్ తండోపతండంబులై॥

గీ॥ కొట్టికొట్టకబిడకలగొంతియొకర్తు।
తిట్టితిట్టకమగనినితెరవయొకర్తు।
పట్టిపట్టకద్వారంబుపడతియొకర్తు।
కాంతతోనున్నదుర్మార్గుగాంచిరపుడు॥ 194

గీ॥ మొండిగోడపైనిలిచినముదితయొకతె।
పాడుదొడ్డిలోనుండినపడతియొకతె।
బొమ్మజెముడులకడనున్నపొలతియొకతె।
సుదతితోనున్నదుర్మార్గుజూచిరపుడు॥ 195

ఉ॥ కట్టినపుట్టమూడజెయిగాజులమోతలుపిక్కటిల్లగా।
బిట్టురయంబునంజనగప్రేముడికాంతలునవ్వటాలకుం।
జుట్టుపసంక్తినువ్విపను జావగమోదినపేడముద్దచే।
గొట్టినతిట్టినంగనదుగోమలియొక్కతెదానునివ్వెరం॥ 196

క॥ రవికుసుమాంబకయొక్కతె।
యువనిందుర్మార్గుమీదనంబకసుమముల్।
మివ్వులంగాబరపెనునీ।
భవనంబురవికుసుమములపాలౌననుచుం॥ 197

చ॥ కనుగొనవచ్చిదంపతులగామినియొక్కతెమత్తురాలుగా।
వునవెదజల్లెదాగనకపుష్పచయంబుమనంబులోపలం।

గనకసుమంబులే యనియోగాక శుభావుక సూచనంబులం।
గనియొకపీనిమందిరము కాంచనసంయుతమౌనటంచునో॥ 198

వ॥ ఇట్లుదుర్మార్గుండు పౌరులొనర్చు సత్కారంబు లంగీకరించుచు నిజగృహంబునకుం జనియెనప్పుడినుండు వార్తవేల్పుల కెఱిం గింపనరిగెనో యనన పరాబ్ధిగ్రుంకె దుర్మార్గునకు నిషేకమువే ళ సూచింపవచ్చిన జోస్యుడన చంద్రుండుదయించెనంత నా రాత్రికుభూపిదుర్మార్గులు కేళీకాగారంబునకుంజనిరి తత్క్షణం బుగృహంబగ్నిదగ్ధంబయ్యె జాయాపతులునల్లు లచందంబు నమాడి కృతాంతనిశాంతాతిథులయిరి పిదప నత్ప్రభుండు రాజ్యంబునకువచ్చె ప్రజలుసుమనస్కులైరి బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు, తపంబుచాలించి తమసతులతోఁగూడ నిజ పదంబులకేగి సుఖంబున నుండిరని యవివేకి హరిశ్చంద్రున కుజెప్పె॥ 199

గీ॥ ఇలనుదుర్మార్గుకాలమున నెవ్వరేని।
గలరెయనినృపుడడిగినకలియుగంబు।
నందు నింటింటనూరూర నుందురయ్య।
వేలకొలదియునని యవివేకియనియె॥ 200

వ॥ తరువాత తన సమాగత కారణం బడిగిన యవివేకి యిట్లని యె॥ 201

గీ॥ కలహాపురిగలఁడొకజన్నిగట్టులుబ్ధ।
నామధేయుడాతడుచిన్న నాటనుండి।

యెరుగడుదినుటబెట్టుటయుతరజనుల।
సొమ్ముకాసించుముష్టికిజోలిగట్టు॥ 202

క॥ ఎంతధనముండినను గా।
సంతయుభోగంబులేకసంభావనకుం।
సంతోషంబునబోవుచు।
వింతకుపెత్తనముబూనుపెరచోపైనన్॥ 203

గీ॥ గొడ్డుచచ్చినరాభందుగోర్కెతోడ।
జేరుపగిదినాలుబ్ధుడుచేరునెవ్వ।
రైనచచ్చుటదనచెవిలోనబడిన।
యంతనిల్లునిల్లాలినట్టెవిడచి॥ 204

చ॥ శవమునుజేరిబేరములుసల్పుచుభారముగానదీనికిన్।
నవరసునీయగాదగునునాయముబల్కుతిడీనికేగదా।
బవళులురాత్రులుందిరిగిపండెనుబుణ్యమటంచువత్తుని।
య్యవసరమిట్లుసేయగద రయ్యమరొక్కటిచూతుమంచనున్॥

గీ॥ కొత్తకుండదడపగోర్కెనెటకునైన।
నేగికార్యమేమొయెరిగివారి।
తిన్నెపైనదానధిష్ఠించియుండును।
గాడుగాచునక్కకరణిధరణి॥ 206

గీ॥ రూకలిచ్చివివాహంబుజేకొనిమొడి।
బీదసాదలకడజేరిపెద్దచూపు।

పేర్మిగనవలెననిపీకిపిండిపెట్టు।
బడుగుగొడ్డునుగాకఁబుపాడిచినట్లు॥
గీ॥ వెలలవేయునుతేదనుపేలకొలది।
ధనముగైకొనువిటులనుదాఱ్చుగర్భ।
ములనుభేధించిమాన్యభూములనులాగు।
వెధవలతోలినోములపంటవేల్పుతండు॥
వ॥ అతనికివెఱ్ఱెమ్మయనుసతిగలదది॥
గీ॥ పతియలసిగీమునకురానబలమహావ।
తిప్రవతాసిరోమణిగానదిట్టుగొట్టు।
మొత్తుజేరెడుతేసిదుమ్మెత్తిపోయు।
బమ్మరాకాసిచందానపైనబడును॥
గీ॥ వందివలెనింటపొర్లాడుబ్లవగమువలె।
గంతులిడుమిడుతవిధముగొంతనొగురు।
కుక్కబోలెమొరుగుమిత్తిఫక్కచిందు।
లాడువెఱ్ఱెమ్మనుగడుసమ్మనగనొప్పు॥
ఆ॥ ఔరఔరయంచునట్టహాసముజేసి।
వంఙ్లుగవ్వగుత్తిపగిదివాఁిల।
ముద్దుపీసెమణ్గుగుద్దులటంచును।
దద్దగుద్దుమాగనిదర్వ్యబట్టి॥
గీ॥ దాలిగుంటలోనేకులుదాచుచుండు।
కుండలోసగ్గిబెట్టుచువండుచుండు,

కుప్పగాల్చి పేలాలను కోరుచుండు,
నవని వెర్రెమ్మ తన పేరు సార్థకముగ॥ 213

గీ॥ చెలికి పనిపాటల యెడల తెలివిసున్న
గాని మగని నిద్దిట్టుటలోన కంచె,
జేసి యెగరవేయుట యందు నెవ్వరేని!
మొదటి తాంబూల మీవలె ముదిత కెపుడు॥ 212

ఉ॥ ఓరి మురాత్మహోరి కుజనోత్తమయో వెధవాధవాధమా!
సారము లేని యీ బ్రతుకు జాలును నింక నుజావ వేరనిన్,
మాఱితినంగ గొట్టియల మందల పండువ జేతునంచు నే,
నేరము వంక వ్రాసతికి నిప్పుల పూజలు సేయు నిశ్చలున్॥ 213

గీ॥ భర్తనామంబు మానిని పల్కరాదు,
గాన బండ వెధవ మొండికి బెట్టితిండి!
పోతపీనుగవత నాజ ప్రేతియంచు!
నిటుల మంగళహారతు లిచ్చునెపుడు॥ 21 4

ఉ॥ రాయను నేడ కేగితివి రాయను జెంతకు జీర జేరవే!
రాయను బల్కకుంట పొగ రాయను ముట్టికి నూరి వెంటపో!
రాయను మింగటాని కెదిరాయను గావెడు నీళ్ళు మోచితే!
రాయను గాళ్ళు పట్టగద రాయను జీటికి మాటి మాటికిన్॥ 215
గీ॥ రోగమేమయిన రాదేమి బాగుగాను!
సంధి జనియించి యైన నుజావ వేమి!

కఫముచేనైననీవిప్పుకాలుపురికి,
జేరవేమిరాఘీయంచుజెలగితిట్టు॥ 216

ఉ॥ అద్దిరయెంతకాలముసకాయువుదీయకయీముగండనే,
మొద్దునుగట్టనామెడనుముప్పుగదావెలిసామినెమ్మికిం,
దద్దయుసంకటంబుగదదగ్ధము జేయుమువీనినంచునే,
పొద్దునబ్రొద్దునుంగనును మొక్కులువేలకొలందిచేయుచున్

గీ॥ పెక్కుతరములనుండియువెధవలైరి,
మాకులంబుననాచాలురాకపోయె,
తలబరువువదలకపోయెదైనమేల,
చిన్నచూపుచూచెననుచుజెలగితిట్టు॥ 218

ఆ॥ బిడ్డలున్నవారుబిడ్డలగడుగొట్టి,
తిట్టివారుమనసుదీర్చుకొంద్రు,
గొడ్డురాలుగానకోమలిమగనినె,
తిట్టికొట్టిమనసుదీర్చుకొనును॥ 219

ఉ॥ తిట్టుమనాపదంబులనుదిన్నగనెప్పుడుబట్టుకున్నచో,
గొట్టుమువిడ్డనిన్నుననుగూరిమినెత్తినిబెట్టుకున్నచో,
పెట్టుముచెంపపెట్టులనువేకువజామునలేవకున్నచో,
నెట్టుమునింటనుండినినునేరమువచ్చినకొంచమైననున్॥ 220

గీ॥ ఈవుసచ్చినచిటికలోనింపుమీర,
పాడుమంగళసూత్రింబుబారదెంపి,

పప్పుబెల్లముగొనివేగవండుగంచు,
గొడ్డులాగుననమలెదమెడ్డెవోరి॥ 221

వ॥ ఇట్లు తిట్టినతిట్టు తిట్టకుండ నిత్యవ్రతంబుగా విరామము లేక తిట్టుచుకొట్టుచు తన్నెకొట్టినాడీ కట్టడియుంచు రట్టుసేయుచు నుపపతులఁ తీసికొని వచ్చిన నానాభరణంబుల గైసేయుచు భర్తకుమృత్యుసదృశంబై యుండె॥ 222

గీ॥ వెలిచవులఁ లెప్పమరిగినవెలదిచెంత।
మగడుకాపురమును జేసి మనగలేడు।
దయ్యమొద్దనుబిడ్డలఁ ధరణినెందు।
మనగవింటిమెకంటిమె మనుజనాథ॥ 223

క॥ ఈరీతినాలుమగలున్।
వైరంబులతోడనెప్డువసుమతినున్నన్।
గారాబుకూతురొక్కతె।
వారికిజనియించిమోదవార్ధిదేల్చెన్॥ 224

గీ॥ పిల్లభూమిపయిబడినవెంటవెంట।
మూడుకాళ్ళముసలికిచ్చిముడినిపెట్టి।
డబ్బులాగవలెనటంచునుబ్బిబేర।
ములనుజాటుచాటునచేయమొదలుపెట్టె॥ 225

క॥ తనభర్తలఁబుడిట్టుల।
గనికరమొకింతలేక కాన్పునుసమ్మం।

బనిసేయుచునున్నాడని।
మనజోక్తినివిప్రమవినిమండిపడిపతిక॥ 226
క॥ కనియారయేమిచేసితి।
చెనటీనాయెఱుకలేకశిశువునుఁదమ్మం।
గనునీపెత్తనమేనా।
యనిపైబడికాళ్ళచేతనటునిటుతన్నెన్॥ 227
ఆ॥ తనివిచనకయంతదండంబుగోకలి।
బండలగొనితనదురెండుకరము।
లందుచావుచావుమంచుబిట్టలయంగ।
గొట్టెగొడ్డుబట్టిగొట్టెనట్లు॥ 228
ఆ॥ గంటకాలవేసికనికరముక్కింత।
లేకవాతబెట్టిలేచిపొమ్ము।
నీకునెలవులేదునీయబ్బగాడితో।
మొత్తుకొమ్మటంచుమోదెమరల॥ 229
వ॥ ఇటులగొట్టంబడిన లుబ్ధుండు తనసతీలలామ పాదంబులపై బడి లేవకకంటనుండి నీరుశరీరంబునుండి రుధిరంబుదొరగ వలపోవుచునిట్టులనియె॥ 230
గీ॥ వినుడురాశపత్తసమంచు వెలయునొక్క।
భూసురాగ్రణిధూర్తాఖ్యఁబొల్చుపుడమి।
కష్టవతినాగయతనికికాంతగలదు।
వారియన్యోన్యరాగంబువశమెపొగడ॥ 231

వ॥ వారికితొమ్మండుగురు పుత్త్రికలుగలరాసంతానములో॥ 232

సీ॥ ఒకదానిమూకవానికినిచ్చెనొకదాని,
నంధునకిచ్చెనునుపుగాను।
బధిరవరునకొక్క పడతినిచ్చెనునిండు,
వికలాంగునకునిచ్చెవెలదినొకతె।
కుష్ఠరోగునకిచ్చెకోమలినొక్కతె,
నొకదానివీక్షించివెకలికిచ్చె।
పంగునకిడెనొక్కబాలనుముదమార,
నొకపుత్త్రిషండునకొనఁనిచ్చె।

గీ॥ సంచులకొలందిరూకలుసంగ్రహించి।
పెండ్లితాళ్లుగట్టినవెనువెంటదోలు।
బఱెపడ్డకుగట్టిగావలుపుగట్టి।
దోలువిధమునపేరాశధూర్తవరుడు॥ 233

వ॥ ఎనమండ్రవ పరిణయంబొనర్చి కడపటితొమ్మిదవ పిల్లకు॥ 234

క॥ దంతములురానిపిల్లకు।
దంతములూడినవరుండెతగజోడంచున్ ।
మంతనముసదలపోయుచు।
గాంతామణితోడనిల్లుగరకరిబలికెన్॥ 235

ఆ॥ పిల్లకారునెలలుచనెవృద్ధధవుని।
వెదకుసమయమువచ్చెనువెలదియేని।

కీర్తిమెంతయునమ్ముదమెట్టులనిన।
కష్టపతిదానికిమిగులకనలిమదిని॥ 236

గీ॥ నాకుకాసులపేరునునయముకొంటి।
వేనియందైనజచ్చినవానికైన।
నిచ్చికొమ్మనుసతిమాటకిచ్చమెచ్చి।
దేశదేశములనపుడుతిరుగసాగె॥ 237

గీ॥ కడుపుమాంసమునమ్మెడిఘనుడుధూర్త।
పతడుభార్యనువిడనాడియఖిలదేశ।
ములవెదకిగనెనల్లునిముసలివాని।
నీగలోకానబుండునీక్షించినట్లు॥ 238

గీ॥ నీవుసచ్చిననేపెద్దనిమురగొనిన।
పిల్లయీల్గిననిందులోచిల్లిగవ్వ।
రాదుకాటికిబోయినవానిపగిది।
యనుచురెండుచుచులుదెచ్చెనల్లునొద్ద॥ 239

వ॥ ఇట్లుధనంబునునల్లుని తనవెంటబెట్టుకొని స్వపురంబున కేగి వివాహప్రయత్నంబులొనరించి ముదిపెండ్లికొడుకుం బల్లకి మెక్కుమనిన॥ 240

క॥ కడుముదుకడగుటను నెడలు।
తడబడవడకుచును జేతదండముగొనుచుం।
బుడబుడపల్లకిజతికెల।
బడనప్పుడుపండుకోతిపగిదిన్ మెరసెన్॥ 241

గీ॥ పెండ్లికూతుచిన్నదిగానభీతిచేత।
కుఱ్ఱోమొఱ్ఱోలబ్బోయంచుగోలపెట్ట।
నపుడుముత్తైదువులులేమియరసిపాత।
బోడియమపల్లకినినెక్కవేడుకలర॥ 242

క॥ వారలబరుపునవల్లకి!
భోగునవంగిపెటపెటనిముత్తునియలుకాఁ।
ధారుణిగూలెరిభర్తయు।
దారయువెధవయునుబేడతట్టలపగిదిఁ॥ 243

వ॥ ఆనిమిషంబుననే పెండ్లికొడుకేడుకట్లసవారినెక్క పిదప వా
నిభోగంబుల నత్తమామ లనుభవించిరి కాన మనకట్టిదశ
యబ్బనీవేల బేలవై యుండు నామాటవినుమనిన వెఱ్ఱమ్మవి
నదయ్యె॥ 244

గీ॥ ఇటులలుబ్ధుడువెఱ్ఱెమ్మయీసుతెత్త।
పోఁసలువుచుండగపిట్ట।
పోఁపిల్లిదీర్చెననగపుత్రినియమ।
భటులుఁగొనిజేర్చిరితమదుపత్తనమున॥ 245

క॥ అకటాపరాలమూటా।
గికురించిమెలకుజనితివెఖేదముచేతన్।
వికలతబొందితినిచ్చట।
పకపకనగుచునొకసారిభాషింపగదే॥ 246

గీ॥ బిడ్డమొడనుగల్గినప్రేమచేత।
గాముగానిదానివలనగలుగబోవు।
సొమ్ముకొఱకెవాడెంతయుసొమ్మసిల్లి।
యకటవిలపించుదశదిశలాలకించు॥ 247

క॥ తనకూతుగొంచులుబ్ధుఁడు।
కనికరపుతలంబు జేరగానడువంగం।
గనివెఱ్ఱెమ్మవచించెను।
జనెదవటకుపిల్లతోడచయ్యాననుచున్॥ 248

గీ॥ పెద్దవల్లకాటికిబోదుబిడ్డనచట।
పెరుగగానుంతుకోన్నాళ్ళుప్రేమపీను।
మనుచుదానికిబోధించియరిగిశవము।
బూడ్చెదాదలచినధనముసకుగాను॥ 249

వ॥ ఖననంబయి సొంతటెంకికి వచ్చిన యనంతరంబ॥ 250

క॥ దినదినముపిల్లనడిగెడు।
తనభార్యకుఁబేతభూమిఁదాచితిననుచున్।
వినయుంబుగపల్కునిరతి।
జనుచుండుననుదినమెంచనసంభావనకున్॥ 251

గీ॥ అదియుభర్తమాటనునమ్మియాత్మజాత।
పెద్దవలిలకెలయుండుండివెలదియయ్యె।

రామరుద్రునకంచునురంజిలంగ,
సాగినపిదపనొకనాడుసంధ్యవేళ॥ 252

ఉ॥ వారుడొకండుమార్గమునవచ్చుచువెర్రెమయింటిలోపలం।
గూరిమిభోజనంబడుగగొట్టుచుతిట్టుచువెళ్ళగొట్టగా।
పారకతిన్నెపైనతడుబబ్బొనగాగనిపొమ్మటంచుశ్రృం।
గారపుకట్టగొట్టిజనకాపురమేడనవల్లకాడనే॥ 253

గీ॥ ఆవచసమునువెర్రెమ్మయాలకించి।
కూతుకాపురమునసుండెకోర్కెనచట।
గంటివెరామరుద్రునగారమందు।
ననగనేరామరుద్రుండనాత్మభవన।
మందునున్నదనివచించెనవనిసురుడు॥ 254

గీ॥ అయ్యొత్రినాయుననీవాయటంచుజేర।
జేరిమృష్టాన్నమునుబెట్టచిన్నపట్టి।
కేమయినభూషణములున్నవేయసంగ।
నత్తబీదవారికెటులమరునగలు॥ 255

క॥ అనిపెక్కువిధంబులవే।
దనుబోలెనటించిబొంకిదానినగల్పైగె।
కొనిమిన్నందివెసంజనె।
గన్నైకెతవుతేరివలసగాంచరుధనముల్॥ 256

గీ॥ నెత్తిమూటతోఁ లుబ్ధుండు నెలవు జేరి।
దివ్వె లేనికంబము భంగి తెరవయుండ।
గారణమడిగి కొంపనిష్కారణముగ।
గూల్చి వేసితివీవంచు గోలబెట్టె॥ 257

ఆ॥ ఏడకూతురల్లుఁడేడచచ్చినపిల్ల।
మఱిబ్రతుకగలదే మహినినందు।
చాలుచాలుఁ గూతునాకు నమృతినొంద।
యోగమబ్బసయ్యొయ్యి విదమునకు॥ 258

ఆ॥ ముల్లెపొట్ట బెట్టిపోసికొంటివె నీళ్ళ।
టంచు నెత్తిమొత్తుకొంచు రొష్ట్లు।
బాదుకొనుచు నాల్క బారకొలందిని।
లాగికొనుచు నంగలార్చె వాడు॥ 259

క॥ ఆమాటలు విని వెఱ్రిమ॥
భూమింజితిబేర్చియప్డెబొందినివిడిచెన్।
జీమంతైన వెరదొరగి।
వ్యామోహంబెట్టికర్తవడయుదుజగతిన్॥ 260

గీ॥ జ్వరముతోడనె వచ్చెడి చలినిబోలె।
నేను నీతోడ వచ్చెద నెలతయంచు।
వ్యయములో వ్యయము కలిసి వచ్చెననుచు।
పండునిప్పులమీఁద పన్నుండె వాడు॥ 261

గీ॥ వాఁడుసచ్చిదయ్యాలయిబట్టినన్ను।
పీకుచుండుఁగానతద్భీతివచ్చి।
నాడఁగరుణింపవేయుననుచుసూర।
డించిబంచెహరిశ్చంద్రనృపతియపుడు॥ 262

క॥ అనికతనేతరియిక్కతఁ।
జనువొప్పఁగబానవాలుసాములకెలమిఁ।
వినిపించినవారుదనివి।
చనిచనిరంతందమతముసదనంబులకుఁ॥ 263

సర్వమేకాశ్వాసము,

సంపూర్ణము.

విష్ణుభట్ల సుబ్రహ్మణ్యేశ్వర విరచితము.